# వదంతులు నమ్మొద్దు.. ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్,ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** జిల్లాలో పిల్లలను ఎత్తుకొని వెళ్లే గ్యాంగ్ లు వస్తున్నాయని సోషల్ మీడియా లోని ప్రచారంలో ఎలాంటి నిజం లేదని, ఎలాంటి వదంతులను నమ్మొద్దని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంలో జిల్లా ప్రజలు భయభ్రాంతులకు గురిచేసే విధమైన మెసేజ్ లు, వీడియో లు సోషల్ మీడియా లో పెట్టవద్దని, ఎవరైనా అ ఌమానస్పమైన వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సంప్రదిస్తే పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. నిష్కారణంగా అనుమానించి అమాయకమైన వ్యక్తులను ఇబ్బంది పెట్టవద్దని, ఏదైనా సమాచారం ఉంటే పోలీస్ అధికారులకు తెలియజేయటానికి డయల్ 100, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670056 లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీస్ అధికారులు 24 గంటలు అందుబాటులో ఉంటారని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## మీడియా ముసుగులో అక్రమాలకు పాల్పడితే చర్యలు : ఎస్పీ

**వికారాబాద్,ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** మీడియా ముసుగులో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. కొందరు మీడియాను ఆయుధంగా చేసుకుని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, దీంతో మీడియాకు, సంబంధిత యాజమాన్యానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. నకిలీ విలేకరుల చేష్టల వల్ల నిజమైన మీడియా ప్రతినిధులు అవమానాలు పాలు కావాల్సి వస్తుందని, ఇలాంటి వారిని గుర్తిస్తే వెంటనే పోలీసు శాఖకు సమాచారం అందించాలని తెలిపారు. నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్లము అని చెప్పి ఓ అంగన్వాడీ టీచర్, ప్రైమరీ స్కూల్ టీచర్ ను నకిలీ రిపోర్లు బెదిరించి, వారి నుంచి డబ్బులు వసూలు చేశారని, దీంతో బాధితులు నవాబుపేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు 6 గురు నకిలీ రిపోర్టలపై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడినట్లు తెలిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.




## తెరుచుకోనున్న నర్సంపల్లి ప్రభుత్వ పాఠశాల

### ఉపాధ్యాయుల డిప్యూటేషన్ల రద్దు

**మాడ్గుల, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల డిప్యూటేషన్లపై జిల్లా విద్యాశాఖ అధికారులు కొరాడా జులిపించారు. మంగళవారం వార్త దిన పత్రికలో విద్యాశాఖ వితపోకడ అనే శీర్షికతో కథనం ప్రచురితమైయింది. దీనిపై జిల్లా విద్యా శాఖ అధికారి స్పందించారు. మాడ్గుల మండలంలోని 27మం దిలో 14 మంది ఉపాధ్యాయులు వారి అనుకూల మండలాల కు డిప్యూటేషన్లపై వెల్లినట్లు వార్త దినపత్రికలో క్లుప్తంగా వివరించడంతో జిల్లా వ్యాప్తంగా డిప్యూటేషన్లు రద్దు చేస్తున్న ట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు ఆదేశాలు జారీ చేసినట్లు మాడ్గుల మండల విద్యాశాఖ అధికారి సర్ధార్ నాయక్ తెలిపారు. మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచే స్తున్న ఉపాధ్యాయులు జిల్లా లోని శేరిలింగంపల్లి, సరూర్ నాగర్, బాలాపూర్ మండలాల్లో డిప్యూటేషన్లపై వెల్లిన వారిని తిరిగి తమ సొంత స్థానాల్లో రిపోర్టు చేయాలని ఎంఈఓ సర్ధార్ నాయక్ ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికైన గిరిజన ప్రాంతాల్లో విద్యాబలోపేతానికి అధికారులు కృషిచేయాలని దీనికి ప్రతిఒక్క ఉపాధ్యాయులు సహకరించాలని సూచించారు.

**వార్తకు స్పందన**

## విద్యారంగం అభివృద్ధి చెందాలంటే నరేంద్ర మోదీ తోనే సాధ్యం

### మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కాలర్ షిప్ చెక్కులను పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**వికారాబాద్,ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** దేశం ప్రగతి పథంలో నడువాలంటే విద్యతోనే సాధ్యమని, ఆ విద్యారంగం అభివృద్ధి చెందాలంటే ప్రధానీ నరేంద్ర మోదీ తోనే సాధ్యమవుతుందని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మోమిన్‌పేట మండల కేంద్రంలోని వింటేజ్ సెంట్రల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్‌కు ఆయన ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సైన్స్ ఫేర్‌ను ప్రారంభించి విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, తల్లిదండ్రులు వారి పిల్లలకు ఇచ్చే మంచి ఆస్తి చదువు అని, నాణ్యమైన విద్యను తల్లిదండ్రులు అందించగలిగితే అదే తరగని ఆస్తి అని తెలిపారు. ప్రధాని మోదీ దేశంలోని వారందరికి నాణ్యమైన విద్యను అందించేందుకు కృత నిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత చాలా ముఖ్యమని అన్నారు. ప్రతి విధ్యార్థి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన తెలిపారు. అనంతరం మోమిన్‌పేట ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విధ్యార్ధులకు జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ తరపున స్కాలర్‌షిప్ లను అందజేశారు. ఈ కార్యక్రమం లో వింటేజ్ స్కూల్ కరెస్పాండెంట్ శ్రీధర్‌రెడ్డి, అనిత, ప్రిన్సిపల్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణ టీకాలు తప్పకుండా వేయిద్దాం

### -జిల్లా పశువైద్య,సంవర్ధక శాఖ అధికారి అనిల్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి29,ప్రభాతవార్త : గోవు, గేదే జాతి పశువులలో ఉచిత గాలికుటంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మార్చి నెలాఖరు వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా పశువైద్య,సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ అనిల్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా గో ,గేదే జాతి పశువులలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మార్చి 1 నుండి 30వరకు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని అన్నారు.ముందస్తుగా వ్యాధి ప్రబలకుండా ఈ టీకాలు జిల్లాలో నెల రోజుల పాటు తేదిలు,గ్రామాలు మండలాల వారిగా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయడం జరిగిందని ఆయన వివరించారు.ప్రణాళిక ప్రకారం ,పశువైద్య సిబ్బందిని జిల్లాలో 54 బృందాలతో మండలానికి 2-3 బృందాల చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ఉన్న 1లక్ష 38,092 గోజాతి మరియు 65,588 గేదె జాతి పశువులతో 3నెలలపైబడిన పశువులన్నింటికి ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ బృందాలు మండల పశువైద్య అధికారి ఆధ్వర్యంలో ప్రణాళిక బద్ధంగా చేపట్టడం జరుగుతందని అన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు,పశు పోష కులకు ముందస్తుగా సమాచారం అందించి ముందుగా గ్రామాల్లో దండోర వేయించి నిర్ణయించిన తేదిలలో అన్ని మండలాలలోని గ్రామాలకు ఉదయాన్నే వెళ్లి,గ్రామంలోని అనినన గో జాతి మరియు గేదే జాతీ పశువులకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి నిఆరణ టీకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# ప్రైమ్‌లాండ్ నర్సరీభూమి..సీలింగ్‌పట్టా..?

## రెవెన్యూ అధికారులు తేల్చాలి

## ప్రైవేట్ వ్యక్తి ఆధీనంలో 2 ఎకరాలు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ప్రైమ్‌లాండ్ వెంచర్‌లో పట్టణ నర్సరీ భూమి ఆక్రమణ వ్యవహారంలో అధికారులపై సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి. ఘట్‌కేసర్ సర్వేనంబర్లు 127(పి), 128, 136 (పి), 137 (పి), 138(పి), 139(పి), 145(పి), 154(పి), 155 (పి)లో దాదాపు 45 ఏకరాలలో 2004 సంవత్సరంలో హూడావెంచర్ చేశారు. పట్టాదారుల నుంచి భూమి కొనుగోలు చేసిన హరికిషన్ మలాని అనే వ్యక్తి ఆధ్వర్యంలో ప్రైమ్‌లాండ్ ప్రాజెక్ట్ ఇండియా లిమిటెడ్ పేరుతో లేఔట్ చేయగా హూడా వైస్‌చైర్మన్ పర్మిట్ నెంబర్ 6628/ఎంపీ/హెచ్2001 ద్వారా ఆమోదించి 2004 డిసెంబర్ 18న ఫైనల్ లేఔట్ జారీ చేశారు. వెంచర్ యాజమాని హరికిషన్ మలాని వెంచర్‌లో స్థలాల విక్రయానికి కె.లింగారెడ్డికి జీపీఏ హక్కులను కల్పించడంతో ఆయన ప్లాట్లు అమ్మారు. ఈవెంచర్‌లో పలు చోట్ల పార్కుల కోసం స్థలాలను కేటాయించారు. ఎమినిటీస్ కోసం 6,295 గజాలు, రోడ్లకు 66,678 గజాలు, ఓపెన్ ఏరియాకు 20,774 (10 శాతం) గజాల చొప్పున కేటాయించి వదిలిపెట్టారు. ఈవెంచర్‌కు ఆనుకొని ఉన్న సర్వేనంబర్ 127/బిలో 1-39 ఎకరాల భూమి సీలింగ్‌పట్టాగా ఉండటంతో హూడా అధికారులు వెంచర్‌లో చూపిన విధంగా ప్లాట్లు చేయకుండా 9,560 గజాల స్థలాన్ని డెలిటెడ్ ఏరియాగా గుర్తించి నమోదు చేశారని స్థానికులు అంటున్నారు. పార్కు స్థలంతో పాటు డెలిటెడ్ ఏరియాగా ఖాళీగా ఉన్న 1-39 ఎకరాల స్థలంలో ఘట్‌కేసర్ మున్సిపల్ అప్పటి కమీషనర్ వసంత 2020 సెప్టెంబర్‌లో నర్సరీని ఏర్పాటు చేస్తూ రూ.22 లక్షల ఎల్ఆర్ఎస్ నిధులను కేటాయించి చుట్టూ బోర్డు నాటి, ఫెన్సింగ్ వేసి మొక్కలను పెంచుతున్నారు. కాగా ఘట్‌కేసర్‌కు చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకుడు కందకట్ల మాధవరెడ్డి 2019 సంవత్సరంలో సర్వేనంబర్ 127/ఎ లోని 11 ఎకరాలలోల భాగంగా 1-39 ఎకరాల 9,560 గజాల స్థలాన్ని వెంచర్ నిర్వహకుడు లింగారెడ్డి నుంచి కొనుగోలు చేసినట్లుగా చెబుతూ తన భూమిలో నర్సరీని ఏర్పాటు చేశారని తొలగించాలని మున్సిపల్ అధికారులను పలుసార్లు కలిశారు. కాగా మాధవరెడ్డి అధికారుల ఆదేశాలు లేకున్నా నర్సరీలో మొక్కలను, బోర్డును మరో పార్కు స్థలానికి తరలించి ఈస్థలాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ఈవిషయమై మున్సిపల్ కమీషనర్ సాబేర్‌ఆలీని సంప్రదించగా మాధవరెడ్డి తన భూమిగా చెబుతున్న డెలిడెట్ ఏరియా 9,560 గజాల స్థలానికి సంబంధించి తమకు ఏలాంటి డాక్యుమెంట్లు అందజేయలేదన్నారు. వెంచర్‌లో డెలిటెడ్ స్థలం, సీలింగ్‌భూమా కాదా అనే దానిపై స్పష్టత కోసం హెచ్ఎండిఏ, రెవెన్యూ అధికారులకు లేఖ రాసి వారు విచారణ జరిపిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సీలింగ్‌భూమిని ఆధీనంలో తీసుకొని మున్సిపల్ నర్సరీని తొలగించిన మాధవరెడ్డిపై చర్యలు తీసుకొని నర్సరీ స్థలాన్ని, పార్కు స్థలాలను రక్షించాలని కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్ మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేసిన ఆమె సీలింగ్ భూమిని సర్వేచేసి రెవెన్యూ అధికారులు హద్దురాళ్లను ఏర్పాటు చేయాలని ఆమె కోరుతున్నారు. మాధవరెడ్డి పట్టాభూమి 127/ఎ ను రిజిస్ట్రర్డ్ డాక్యుమెంట్‌లో చూపించి 127/బిలోని 1-39 ఎకరాల సీలింగ్‌భూమిని (డెలిటెడ్ ఎరియా 9,560 గజాలు) పోజిషన్‌ను ఆధీనంలోకి తీసుకున్నారని ఆమె ఆరోపిస్తున్నారు. ప్రైమ్‌లాండ్ వెంచర్‌లో ప్లాట్లు, ఖాళీ స్థలాలను విక్రయించిన లింగారెడ్డి ఇటీవల చనిపోగా డెలిటెడ్, సీలింగ్ భూమి వ్యవహారం బయటకు రావడంతో పట్టణంలో తీవ్ర చర్చనీయాంగా మారింది. మున్సిపల్ కమిషనర్ ఏలాంటి ఆదేశాలు ఇవ్వకుండా మాధవరెడ్డి నర్సరీని మొత్తం మరో పార్కు స్థలంలోకి తరలించడం గమనార్హం. అధికారులు ప్రభుత్వ, పార్కు స్థలాలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ఆక్రమణ సమస్యలు వస్తున్నాయని సీడీఎంఏ, అదనపు కలెక్టర్లు స్పందించి సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




ఘట్‌కేసర్ ప్రైమ్‌లాండ్‌లో ప్రైవేట్ వ్యక్తి ఆధీనంలోకి తీసుకున్న నర్సరీ స్థలం (లేఔట్‌లో డెలిటెడ్‌భూమిగా చూపిన దృశ్యం)

# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేలా సమన్వయంతో విధులు నిర్వహించాలి

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అధికారులకు సూచన



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కె.శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :** ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి, నోడల్ అధికారులు ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందించే విధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు.గురువారం జిల్లా సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలోని కలెక్టర్ ఛాంబర్‌లో మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు సంబంధించి నోడల్ అధికారులు, డీఏఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ నెల 26వ తేదిన మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. అదేరోజు నుండి ఎన్నికల కోడ్ వర్తిస్తుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో సైతం నియ మావళి అమల్లోకి వచ్చిందన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసిసి) నిబంధనలు, ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలైన్ టీంల బాధ్యతలను తెలియజేశారు. అసెంబ్లీ శాసన సభ ఎన్నికల మాదిరిగానే ఎన్నికల కోడ్ వర్తిస్తుందని,జిల్లాలో ఎఫ్.ఎస్టి, ఎస్ఎస్‌టీ.వియస్ టీంలను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కూడా నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లు జరకుండా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు.శాసన సభ ఎన్నికలలో తక్కువ ఓటింగ్ శాతం నమోదు అయిన ప్రాంతాలలోని ప్రజలకు స్వీప్ కార్యక్రమాలు ద్వారా ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పించాలని డీఆర్‌డీఏ పిడికి సూచించారు. పోలింగ్ కేంద్రాలలో 1500 కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే వాటికి సంబంధించి సహాయక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు గుర్తించాలని సూచించారు. ఫిర్యాదులపై నోడల్ అధికారులు ఎప్పటికప్పుడు స్పందించే విధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సీఈవో కృష్ణరెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పిడి శ్రీలత, సీపీవో సౌమ్య, జిల్లా పరిశ్రమల అధికారి,ఎన్నికల విభాగం అధికారి సైదులు, ఎక్సైజ్ శాఖ అదికారులు, డీఏవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

## వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి : కలెక్టర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :** వేసవిలో నీటి ఎద్దడి లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక జిల్లాలోని మున్సిపాలిటీ పరిధిలో అందించే నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి నీటి సరఫరాపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి ప్రారంభమైన దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందస్తుగా గుర్తించి ప్రణాళిక బద్ధంగా నీరు క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న ప్రాంతాలలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నీటి సమస్యలు తలెత్తకుండా కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని రూరల్ ఏరియాల్లో, అర్బన్ ఏరియాల్లో,హాబిటేషన్స్ లో ఎక్కడా త్రాగునీటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలని అన్నారు. లీకేజీ వంటి సమస్యలు తలెత్తకుండా పైప్ లైన్ మరమ్మతులు చేపట్టాలన్నారు. అదికారులందరూ బాధ్యతగా పని చేయాలని, సమిష్టిగా పనిచేసి వేసవిలో నీటి సమస్యలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రతిమసింగ్, భూపాల్‌రెడ్డి, జడ్పి సీఈవో కృష్ణ రెడ్డి,డిపివో, మిషన్ భగీరథ ఎస్.ఈ అంజనేయులు, ఎస్.ఈ పీఆర్ రాజేశ్వర్, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పట్నం సునీతారెడ్డి

**-కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో నూతనోత్సహంలో శ్రేణులు**

**-బిజెపి అంటే ఇష్టం కాని అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిపైనే అఇష్టం**

**చేవెళ్ళ, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త**

చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థిగా పట్నం సునితారెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది. వికారాబాద్ జడ్పీ చైర్మన్ పట్నం సునీతారెడ్డిని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడంతో అభిమానుల్లో నూతనోత్సం నెలకొంది. చేవెళ్లలో నిర్వహించిన జన జాతర సభలో పట్నం సునీతారెడ్డికి సిఎం రేవంత్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. బహిరంగ సభలో ముందుకు రావాలని పలుమూర్లు పట్నం సునితారెడ్డికి సిఎం రేవంత్‌రెడ్డి దారి చూపారు. చేవెళ్ల పార్లమెంట్‌కు పోటీకి అభ్యర్థులు చాలా మంది పోటి పడ్డారు. పార్టీ అధిష్టానం పట్నం సునీతారెడ్డికి పట్టం కట్టింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కు పట్నం సునీతారెడ్డి సుపరిచితురాలు కావడంతో గెలుపు ఖాయమని బావిస్తున్నారు.చేవెళ్ల పార్లమెం ట్‌కు మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కూడ పోటీ పడ్డారు. సిఎం రేవంత్‌రెడ్డి మాత్రం పట్నం సునీతారెడ్డివైపు మొగ్గుచూపారు. జన జాతర సభను విజయవంతం చేయడంలో పట్నం కుటుంబం పూర్తిగా విజయవతం అయ్యింది. పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల్లోని ప్రతి గ్రామంలోని ప్రజలను సునీతారెడ్డికి పరిచయంతో పాటు ప్రతి గ్రామానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధిలో తన మార్కును ముద్ర వేసుకున్నారు. జనం మెచ్చిన నెత సునితారెడ్డి ఖావడంతో అధిష్టానం కూడ అమె వైపు మొగ్గు చూ పింది. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపికి మంచి నాయకులు కార్యకర్తలున్నారు. బిజెపి వైపు యువత ఎక్కువగా ఆసక్తిని చూపిస్తున్నారు. దీంతో బిజెపి బలంగా ఉంది కాని ఎంపి అభ్యర్థి కోంఢ విశ్వే శ్వర్‌రెడ్డిపైనే నేతలతో పాటు జనం కూడ అ ఇష్టం వ్యక్తం చేస్తున్నారు.మాజీ ఎంపి కోండ విశ్వేశ్వర్‌రెడ్డి వ్యక్తి గతంగా మంచి వ్యక్తినే కాని రాజకీయంగా మాత్రం అసమర్థుడన్న విమర్శలు వినిపిస్తున్నారు.

గతం లో చేవెళ్ల ఎంపిగా ఐదు సంవత్సాలు పని చేసి చేవెళ్లకు చిరస్థాయిగా నిలిచిపో యి ఉండే విధంగా ఎం పని చేశారన్న విమర్శలు కూడ ఉన్నాయి. ఎంపిగి పని చేసిన కాలంలో బోటింగ్ చేయడం, ప్రభుత్వ పాఠశాలల్లో బాత్ రూంలను క్లీన్ చేవడం తప్ప ప్రజలకు ఉపయోగపడే పని కోసం నిధులు మంజూరు చేయించలేదన్న అరోపణలున్నా యి. ఎంపి రంజీత్‌రెడ్డి తన పదవి కాలంలో చేవెళ్ల జనంకు ఉపయోగపడే పనులు చేశారన్న పెరు ఉంది.పార్లమెంట్ పరిధిలో ఎంపి రంజీత్‌రెడ్డి చేసిన పనులు దర్శనమిస్తుంటాయి. చేవెళ్ల కాంగ్రెస్ కంచుకోటను మళ్లీ దక్కించుకనేందుకు కాంగ్రెస్ నాయకులు ఉత్సాహం చూపిస్తున్నారు.

## గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలి

### ఎంసిపల్లి తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి

**శామీర్‌పేట, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త**

జగ్గంగూడ గ్రామపంచాయతీ పరిధిలోని జగ్గంగూడ, సంపన్‌బోల్, జగ్గంగూడ కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి ప్రతి ఒక్కరు సహకరించాలని మూడుచింతలపల్లి మండల తహసీల్దార్, గ్రామ ప్రత్యేక అధికారి వెంకట నర్సింహ్మారెడ్డి సూచించారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగ తహసీల్దార్,గ్రామ ప్రత్యేక అధికారి వెంకట నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ గ్రామ కంఠం భూమికి సంబంధించిన వివరాలను తెలుసుకుని ఆ దిశలో చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడటానికి తాము కృతనిశ్చయంతో ఉన్నామని తెలిపారు. జగ్గంగూడ గ్రామ మాజీ సర్పంచు సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత అధికారులదేనని అన్నా రు. జగ్గంగూడ గ్రామంలో గ్రామ కంఠం భూమిలో (తోట బావి దగ్గర) యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారిచే క్రీడా మైదానంలో వాకింగ్ ట్రాక్, యువకులు వ్యాయామం చేసుకోవటానికి ఓపెన్ జిమ్, మహిళలు బతుకమ్మలు వేసుకోవటానికి హౌస్ ఏర్పాటు, ఆ స్థలంలో పూలమొక్కలు, ఔషధ మొక్కలు నాటి అం దంగ తీర్చిదిద్దినందుకు యునైటెడ్ వే ఆఫ్ హైదరా బాద్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులకు ఆయన ధ్యవా దాలు తెలిపారు. ఆ స్థలంలో చిన్నారులు ఆడుకో వటానికి ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని సంస్థ ప్రతినిధులను కోరుతున్నట్లు ఆయన తెలిపారు. పాల్గొన్న ప్రత్యేక అధికారి, తహసీల్దార్ వెంకటనర్సిం హ్మారెడ్డిని, గ్రామపంచాయతీ సిబ్బందిని, ఆ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులను మాజీ సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి సన్మానించి అభినందించారు. ఆ సంస్థ ప్రతినిధులతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి మనీ, మాజీ ఉప సర్పంచు బుద్ది శ్రీనివాస్, మాజీ వార్డుసభ్యులు జహంగీర్, అనిల్‌రెడ్డి, గ్రామస్థులు, పాల్గొన్నారు.




మాట్లాడుతున్న తహసీల్దార్,గ్రామ ప్రత్యేక అధికారి వెంకట నర్సింహ్మారెడ్డి,పాల్గొన్న యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ ప్రతినిధులు

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### రాష్ట్ర ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**షాబాద్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం నగరంలోని ఆయన నివాసంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్ ఆయనను కలిసి సన్మానించారు. అనంతరంషాబాద్ మండల సమస్యలపై చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలన్నారు. ఎంపీ అభ్యర్థినీ భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీసర్పంచులు ఖాజామియాపటేల్, రవీందర్‌నాయక్, ఆంజనేయులు, నాయకులు కిషోర్ నాయక్, సుభాష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రవి, ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులు, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.



మంత్రి శ్రీధర్‌బాబును సన్మానిస్తున్న నాయకులు



ఎస్.నారాయన్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

## రుక్మాపూర్ గ్రామ అభివృద్ధికి కృషిచేస్తాం

**మండల కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షులు ఎస్.నారాయన్‌రెడ్డి**

**పెద్దేముల్, ఫి్బ్రవరి 29, (ప్రభాతవార్త):** తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో రుక్మాపూర్ గ్రామ అభివృద్ధికి కృషిచేస్తామని మండల కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు,సొసైటి డైరెక్టర్ ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండలం రుక్మాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్‌నిధులు రూ. 5 లక్షలతో సీసీ రోడ్డు పనులకు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు ప్రారంభించారు. వారి ఆహ్వానం మేరకు ఎస్.నారాయన్‌రెడ్డి వెళ్ళగాఆయనను వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందా యని, ప్రస్తుతం కూడా పల్లెలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుర్వ మల్లేశం, టి,చంద్రప్ప, శివరాజ్, సందమోల్ల శ్రీనివాస్,సందమోల్ల సురేందర్, పెద్ద రాచయ్య, చంద్రప్ప, వీరప్ప, కే.శేఖర్, మహేష్, పెంటప్ప పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

**సీనియర్ నాయకులు బి.శేఖర్**



అండర్ డ్రైనేజి పనులను ప్రారంభిస్తున్న నాయకులు

**పెద్దేముల్, పి్బ్రవరి 29, ప్రభాతవార్త:** అభివృద్ధి, ప్రజాసంక్షేమమే కాంగ్రెస్‌పార్టీ ధ్యేయమని ఆ పార్టీ సీనియర్ నాయకులు బాలప్పొల్ల శేఖర్, నాగిరెడ్డిఅన్నారు. గురువారం పెద్దేముల్ మండలం నాగులపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 10 లక్షలలో అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులనుగ్రామస్థులతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా శేఖర్, నాగిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని గుర్తుచేశారు. ఇందిరమ్మ ఇళ్ళు, ఉచిత విద్యుత్, పించన్లు, ఆరోగ్య శ్రీ, రుణమాఫీ తదితర పథకాలను ప్రవేశపెట్టి సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి చేసింది కాంగ్రెస్సెనని అన్నారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంరెడ్డి, వీరారెడ్డి, యాదవరెడ్డి, జక్కుల శ్రీనవాస్, ఏ.నాగేశ్, హెచ్.శ్రీనివాస్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పంచాయతీ పన్నులను వసూలు చేయాలి : డిఎల్‌పీఓ



రికార్డులను పరిశీలిస్తున్న డిఎల్‌పిఓ శంకర్‌నాయక్

**పెద్దేముల్, పి్బ్రవరి 29, ప్రభాతవార్త:** సకాలంలో గ్రామ పంచాయతీ పన్నులను వసూలు చేయాలని డిఎల్‌పిఓ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వివిధ రికార్డులను డిఎల్‌పిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ శంకర్ నాయక్ మాట్లాడుతూ రికార్డులను, అకౌంట్లను సక్రమంగా ఎప్పటికప్పుడు నిర్వహించాలని అన్నారు. 100 శాతము పన్నులను వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి సంజీవ్‌కు సూచించారు. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటు వారి సమస్యలనుపరిష్కరించేందుకు కృషిచేయాలని అన్నారు. గ్రామంలో తాగు నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి ఒక్కరుసహకరిస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యమని, అందుకు గ్రామాభివృద్దిలో ప్రతిఒక్కరు బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## కడుపు నొప్పితో వృద్ధుడి ఆత్మహత్య

**ఆదిభట్ల ఫి్బ్రవరి29,ప్రభాతవార్త :** కడుపునొప్పి తట్టుకోలేక వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని చేటుచేసుకుంది. ఆధిభట్ల ఎస్ఐ శ్రీనివాస్ రావు వివరాల ప్రకారం.. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోగల బొంగులూరులో నివాసం ఉండే మద్ధి శ్రీనివాస్ రెడ్డి (75) గత కొంతకాలంగా కిడ్ని సమస్యతో బాధపడుతున్నాడు.చాలా రోజుల నుండి డాక్టర్లను సంప్రదిస్తున్నప్పటికి తగ్గకపోవడంతో బుధవారం రోజున కడుపునొప్పి తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఈ విషయంపై బుధవారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఈ నెల 9,10న ఉమ్మడి రంగారెడ్డి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

**చేవెళ్ల, ఫి్బ్రవరి 29 ప్రభాతవార్త :** ఈ నెల 9,10వ తేదీల్లో ఓపెన్ టూ ఆల్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్స్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని దామరగిద్ద గ్రామంలో సీనియర్ నేషనల్ వాలీబాల్ క్రీడాకారుడు బోడ అనిల్ కుమార్ స్మారకార్థం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఆసక్తిగల క్రీడాకారులు ఈ నెల 7,8వ తేదీల్లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఓపెన్ టూ ఆల్ విభాగంలో మొదటి బహుమతి రూ.లక్ష, రెండవ బహుమతి రూ.50వేలు, అదేవిధంగా రూరల్ విభాగంలో మొదటి బహుమతి రూ.70వేలు,రెండవ బహుమతి రూ.50వేలు,తృతీయ బహుమతి రూ.30వేలు ఉంటుందన్నారు. ఓపెన్ టూ ఆల్ విభా గంలో అన్ని రాష్ట్రాల క్రీడాకారులు అర్హులని తెలిపారు.మరిన్ని వివరాల కోసం 9652367268, 9989379147,7680988771, 903218840 నంబర్లను సంప్రదించాలన్నారు.

# దివ్యాంగులకు ఫిజియోథెరపీ వైద్యులను నియమించాలి

**-నైబర్‌హుడ్ కేంద్రానికి రాక ఇబ్బందులు**
**-ఆటో రవాణా సౌకర్యం కల్పించాలి**

**ఘట్‌కేసర్, ఫి్బ్రవరి 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని దివ్యాంగుల పునరావాస కేంద్రం నిర్వహణ లేమితో వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారు. ఘట్‌కేసర్ మండలంలోనే అత్యధికంగా ఎదులాబాద్ గ్రామంలో 376 మంది దివ్యాంగులు ఉండటంతో వారికి తోడ్పాటును అందించేందుకు 2003 సంవత్సరంలో ప్రభుత్వం ఇక్కడ దివ్యాంగుల పునరావాసకేంద్రం (నైబర్‌హుడ్ సెంటర్)ను ప్రారంభించింది. గత 20 సంవత్సరాలుగా ఇక్కడ వికలాంగులకు పలు రకాల శిక్షణ సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి నెల 6వ తేదీన మనోప్రగతి కార్యక్రమం నిర్వహించి మానసిక, శరీర వైకల్యం కల్గిన వికలాంగులకు ఫిజియోథెరపీ చేస్తారు. ప్రతినెలా 23వ తేదీన తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి మానసిక వైకల్యంతో బాధపడుతున్న పిల్లల ఆరోగ్యం, ఫలితాలపై చర్చిస్తారు. మండలంలోనే దివ్యాంగుల పునరావాహస కేంద్రం ఇక్కడ అందుబాటులో ఉండటంతో ఇతర గ్రామాల నుంచి వికలాంగులు వచ్చి పునరావాసం, శిక్షణ పొందవారు. అయితే గత 3 సంవత్సరాలుగా ఇక్కడికి ఫిజియోథెరపీ వైద్యులు రాకపోవడంతో వికలాంగులకు, పక్షవాతంతో బాధపడుతున్నరోగులకు వైద్యం అందడం లేదు. గతంలో ఆటోలో అన్ని గ్రామాల నుంచి వికలాంగులను ఇక్కడి కేంద్రానికి తరలించేవారు ఇప్పుడు ఆటో రవాణా సౌకర్యం లేకుండా పోయింది. డిఆర్‌డిఏ ప్రాజెక్టు ద్వారా పీడీ, ఏపీఎం స్థాయి అధికారులు సెంటర్‌లో జరిగే కార్యక్రమాలకు హాజరై పర్యవేక్షణ చేసేవారు. గత




ఎదులాబాద్‌లోని దివ్యాంగుల పునరావాస కేంద్రం

3 సంవత్సరాలుగా ఫిజియోథెరపీ డాక్టర్ రాకపోవడం, ఆటో సౌకర్యం లేకపోవడంతో దివ్యాంగులకు సరైన సేవలు అందడం లేదని వికలాంగులు వాపోతున్నారు. ప్రభుత్వం నుంచి నిధుల లేకపోవడంతో డాక్టర్‌ను నియమించడం లేదని ఆటోకు కిరాయి డబ్బులు చెల్లించలేకపోతున్నారని తెలుస్తుంది. ఈసమస్యలపై అధికారులు పలుసార్లు ఉన్నత స్థాయిలో నివేదించినప్పటికి బడ్జెట్ లేకపోవడంతో ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. కేంద్రం ఆవరణలో పిల్లల ఆటల పరికరాలు లేకపోవడంతో నిర్వహణ నామమాత్రంగా మారింది. అధికారులు స్పందించి, దాతలు ముందుకు వచ్చి ఇక్కడి సెంటర్ నిర్వహణ, అభివృద్ధి, సౌకర్యాల కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలని వికలాంగులు కోరుతున్నారు.



అఖిలపక్ష నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

## ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి

**అఖిలపక్షల నాయకుల సమావేశంలో తహశీల్దార్**

**కొడంగల్,ఫి్బ్రవరి 29ప్రభాతవార్త** రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అఖిలపక్ష పార్టీల నాయకులుతో తహశీల్దార్ విజయ్‌కుమార్ సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.కొడంగల్ నియోజకవర్గంలో 2,42,267 మంది ఓటర్లు ఉండగా అందులో 1,19,237 మంది పురుషులు,1,23,020 మంది మహిళా ఓటర్లు ఉన్నారని తెలిపారుఅసెంబ్లీ ఎన్నికల అనంతరం కొత్తగా సుమారు 6వేల మంది ఓటు హక్కు పొందినట్లు తహశీల్దార్ తెలిపారు.

**మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే చర్యలు తప్పవుః తహశీల్దార్**

ఇంటర్మీడియట్ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే చర్యలు తప్పవని తహశీల్దార్ విజయ్‌కుమార్ అన్నారు.జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు.మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే డిబార్ చేయడమే కాకుండా క్రిమినల్ కేసులు విధించడం జరుగుతుందని తెలిపారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు



పరీక్ష కేంద్రం దగ్గర విద్యార్థులను తనిఖీ చేస్తున్న పోలీసులు

**కొడంగల్,ఫి్బ్రవరి 29ప్రభాతవార్త** ఇంటర్ వార్షిక పరీక్షల్లో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి.ఇంటర్ పరీక్షల్లో భాగంగా రెండవ రోజు గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం తెలుగు,ఉర్దు,సాంస్కృతం పరీక్షలకు 512 మంది విద్యార్థులకు గాను 501 మంది విద్యార్థులు హాజరైనట్లు పరీక్షల సూపరిండెంట్ మధుసుదన్‌రెడ్డి తెలిపారు.11 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. కాగా ఇంటర్ పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా పరీక్షల కేంద్రం దగ్గర సీఐ రాములు,ఎస్సై భరత్‌రెడ్డిలు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. పరీక్షకు హాజరైయ్యే ప్రతివిద్యార్ధిని క్షుణ్ణంగా తనిఖీలు చేసిన అనంతరమే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తున్నారు.

## లక్ష్మీదేవిపల్లిలో జ్యోతిర్లింగ మహాపడిపూజ



పూజా కార్యక్రమంలో పాల్గొన్న శివభక్తులు

**జిల్లెడు చౌదరిగూడ, ఫి్బ్రవరి 29,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో గురువారం ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి కమ్మరి భూపాలచారి ప్రత్యేక పూజలు చేశారు. శివసామస్మరణతో మాసనిక ప్రశాంతత ఏర్పాడుతుందని అన్నారు. దైవచింతన కలిగినవారు ఇతరులకు హాని చేయరని ఆయన పెర్కొన్నారు. ప్రజా శ్రేయస్సుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, సత్యనారాయణ, యాదయ్య, నర్సింహులు, హరీష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**జిల్లెడు చౌదరిగూడ, ఫి్బ్రవరి 29,(ప్రభాతవార్త):** విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి తోటి విద్యార్థులను, ఉపాధ్యాయులను మెపించారు. జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోపి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థులు తరుణ్ ప్రధానోపాధ్యాయుడిగా, డిఈఓగా మనూష, ఎంఈఓగా సౌమ్య, కలెక్టర్‌గా అనాస్‌హైమద్‌లు వ్యవహరించారు. విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు బోదించి మంచి అనుభూతిని పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విల్సన్‌సూనిల్, విజయ్‌కుమార్, యాదయ్య, రాఖీ, లిల్లి ప్రవీణ, పార్వతమ్మ, లక్ష్మయ్య, శ్రీనివాస్, శంకర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు

## ఎమ్మెల్యేల పర్యటను విజయవంతం చేయండి

**జిల్లెడు చౌదరిగూడ, ఫి్బ్రవరి 29,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు స్థల పరిశీలనకు వస్తున్న పాలమురు ఎమ్మెల్యేల పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన విలెకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విషలమైందని ఆయన పెర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలమురు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంబించేందుకు ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే ఎమ్మెల్యేలు స్థల పరిశీలిన చేస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ విలెకరుల సమావేశంలో మాజి వైస్ ఎంపిపి చంద్రబాబుగౌడ్, అజ్జు మక్సుద్, మల్లెష్, జంగయ్య, తదితరులు ఉన్నారు.

## దేవాలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎంపీపీ



**ఘట్‌కేసర్ రూరల్, ఫి్బ్రవరి 29, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నానగర్ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ ఆలయ నిర్మాణానికి ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి గురువారం కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆరాధ్యదేవతలు అయిన ఎల్లమ్మ, పోచమ్మ ఆలయాలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు నూతనంగా ఆలయాలు నిర్మించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అమ్మవార్ల అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ. బాల్‌రెడ్డి, యాదిరెడ్డి, నర్సింహ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి

**జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి**



**షాబాద్, ఫి్బ్రవరి 29, ప్రభాతవార్త :** గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించి మంచిపేరు తీసుకురావాలని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీఆర్ఆర్ మినీస్టేడియంలో దివంగతనేత పట్నం రాజేందర్‌రెడ్డి స్మారకార్థం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం వారితో మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంత యువత గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయికి క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడాకారులకు కావాల్సిన అన్ని విధాలుగా మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. దివంగత నేత స్వర్గీయ పట్నం రాజేందర్‌రెడ్డికి క్రీడలంటే ఎంతో ప్రాణామన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి సంవత్సరం జిల్లా స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడల్లో గెలుపొందిన వారికి నగదుతో పాటు మెమెంటోలు అందజేశారు. నాయకులు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు పామెన జ్యోతిభీంభరత్**

**షాబాద్, ఫి్బ్రవరి 29, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు పామెన జ్యోతిభీంభరత్ అన్నారు. గురువారం మండలంలోని కేశవగూడ, షాబాద్ గ్రామాల్లో మహిళా కమిటీలు వేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ దీవేనాలతో యువ మహిళానేత ప్రియాంక నేతృత్వంలో దేశవ్యాప్తంగా ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో మహిళల మద్దతు ఎంతో అవసరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు వరంలాంటిదన్నారు. రూ.500 గ్యాస్‌సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలు లబ్దిదారులందరికి వర్తిస్తుందన్నారు. మహిళల సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. త్వరలో మిగిలిన గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షురాలు పీసరి అనితాసురేందర్‌రెడ్డి, పార్టీ మహిళ మండల అధ్యక్షురాలు అశ్విని, మాజీ సర్పంచ్ సుబ్రమణేశ్వరీ, నాయకులు రవీందర్, శ్రీను, శివకుమార్, నర్సింలు, బాల్‌రాజ్, ఆయా గ్రామాల మహిళ నాయకురాలు తదితరులు ఉన్నారు.





చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తదితరులు

## పాడి రైతుల సమస్యలను పరిష్కరించాలి

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, ఫి్బ్రవరి 29, (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా చూడాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. గురువారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా జి.చిన్నారెడ్డి ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పుష్పగూచ్ఛం, శాలువాలతో సత్కరించి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పాడి రైతులు పడుతున్న సమస్యలపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేసి రైతుల బాధలను వివరించారు. అనంతరం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న విజయ డైరీని మూసివేయించాలనే కుట్రలు జరుగుతున్నాయని, ప్రైవేటు రంగం సంస్థలు అన్ని ఏకమై ఇతర రాష్ట్రాల నుంచి పాలను తీసుకువస్తున్నారని ఆయన ఆరోపించారు. తద్వారా పాడి రైతులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తుందని వారి సమస్యలను పరిష్కారించాలని ఆయన కోరారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సహితం విన్నవించానన్ని ప్రణాళిక సంఘాన్ని తెలియజేయాలనే ఉద్దేశ్యంతోనే వినతి పత్రం అందజేశానని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న విజయ డైరీని ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. గత కొంత కాలంగా చెల్లించనటువంటి డబ్బులను వెంటనే చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రైతులకు అందించే ఇన్సెంటివ్ బోనస్ 4 రూపాయలు చెల్లించకుండా వాయిదా వేస్తున్నారని వాటిని వెంటనే రైతులకు అందేవిధంగా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని ఆయన వినతి పేర్కొన్నాట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిని కలిసి వారిలో ఎమ్మెల్యేతో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పోలీసు సిబ్బంది ఔదార్యం



హోంగార్డు ప్రవీణ్‌కు ఆర్థిక సాయం అందజేస్తున్న ఇబ్రహీంపట్నం సిఐ సైది రెడ్డి, సిబ్బంది

**ఇబ్రహీంపట్నం, ఫి్బ్రవరి 29, ప్రభాతవార్త:** పోలీస్ సిబ్బంది ఆపదలో ఉన్న తోటి ఉద్యోగికి ఆర్థిక సాయం అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న ప్రవీణ్ భార్య అనారోగ్యంతో నగరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రవీణ్ ఆర్థిక సరిస్థితి దృష్టిలో ఉంచుకొని తనతో పాటు పనిచేస్తున్న తోటి ఉద్యోగులు తలా ఓ చేయి వేసారు. సేకరించిన మొత్తం రూ.56వేలు సిఐ సైదిరెడ్డి చేతులమీదుగా ప్రవీణ్‌కు ఆర్థిక సాయం అందజేసారు. ప్రవీణ్ ఆర్థిక సాయం అందించిన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐలు మారయ్య, నాగరాజు, మైబెల్లి, రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## జమియతే ఉలేమా ఆధ్వర్యంలో చలివేంద్రం

**ప్రారంభించిన తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి**



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిఎస్పీ

**తాండూరు, ఫి్బ్రవరి 29, ప్రభాతవార్త :** వేసవిని దృష్టిలో ఉంచుకొని జమియతే ఉలేమా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి, తహసీల్దార్ తారాసింగ్ వేరువేరుగా ప్రారంభించారు. గురువారం జమియతే ఉలేమా వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్ అతహార్ ఖాస్మీ ఆధ్వర్యంలో పట్టణంలోని డిఎస్పీ కార్యాలయం సమీపంలో, వినాయక్ చౌక్ సమీపంలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. డిఎస్పీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిఎస్పీ బాలకృష్ణారెడ్డి, వినాయక్‌చౌక్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహసీల్దార్ తారాసింగ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని జమియతే ఉలేమా ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. వివిధ గ్రామాల నుంచి ఎంతో మంది ప్రజలు ప్రతి నిత్యం తాండూరు పట్టణానికి రావడం జరుగుతుందని, వారి దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మౌలానా అబ్దుల్లా అజరు ఖాస్మీ, తాండూరు అధ్యక్షులు అబ్దుల్ సలాం, ప్రతినిధులు హఫీజ్ రైసొద్దీన్, అఫీజ్ మహమ్మద్ మక్బూల్ అహ్మద్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కమల్ అతహార్, మౌలానా ఉమర్ ఫరూఖ్ ఖాస్మీ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విలేకరులపై కేసు నమోదు

**నవాబుపేట,ఫి్బ్రవరి 29, ప్రభాతవార్త :**

సమాజంలో పాత్రికేయులది సముచిత స్థానం ఉంది. దానిని అడ్డుపెట్టుకుని ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న మహిళలపట్ల అసభ్యకరంగా వ్యవహరించిన ప్రభుద్దులపై కేసు నమోదైన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ ఐ భరత్ భూషణ్ కథనం ప్రకారం.. మండల పరిధిలోని ఓ అంగన్‌వాడీ కేంద్రానికి వికారాబాద్‌కు చెందిన విలేకరులమని అంగన్‌వాడీ కే ంద్రానికి చేరుకున్న కొందరు నకిలీ విలేకరులు అక్కడ విధులు నిర్వహిస్తున్నకార్యకర్తను పాఠశాలకు సంబంధించిన వివరాలు అడిగారు. దీంతో అదే భవనంలో కొనసాగుతున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు లేకపోవడంతో ఆమె గురించి వాకాబు చేశారు. అదేవిధంగా రికార్డులు చూపాలని కోరారు. పాఠశాల విద్యార్థులు సహితం అంగన్‌వాడీ పిల్లలతో ఉన్నారని ఉపాధ్యాయురాలు సెలవుపై వెళ్లిందని చెప్పారు. దీంతో సంబంధం లేదని ఈ విషయాన్ని పేపర్లలో ప్రచురిస్తామని బెదిరించారు. దీంతో భయాందోళనకు గురైన అంగన్‌వాడీ కార్యకర్త వారిని ప్రచురణ చేయకూడదని వేడుకుంది. అందువారు ప్రతిఫలంగా డబ్బులు ఇవ్వాలని కోరారు. ఇదిలా ఉండగా అంగన్‌వాడీ కార్యకర్త పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నకిలీ విలేకరులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.